www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -253 బుధవారం 27 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-



## భారత రాజ్యాంగం

# ప్రజాస్వామ్య దీపిక

- 'దేశమే ముందు' సెంటిమెంట్ భారత రాజ్యాంగాన్ని చిరస్థాయి చేస్తుంది
- రాజ్యాంగం 'నిరంతరం పారే ఏరు': ప్రధాని మోడీ అభిభాషణ
- సుప్రీం కోర్టులో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

న్యూఢిల్లీ: నవంబర్ 26 ప్రజావినికిడి:ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం రాజ్యాంగాన్ని 'సజీవ ఏరు'గా శ్లాఘించారు. భారత్ పరివర్తన సమయంలో ముందుకు సాగుతున్నప్పుడు అది 'మార్గదర్శక కిరణం'గా ఉపకరించిందని ప్రధాని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామిక దీపిక అని అభివర్ణించారు. సుప్రీం కోర్టులో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో ప్రసంగించిన మోడీ ముంబయి ఉగ్ర దాడి హతులకు నివాళి అర్పించారు. దేశ భద్రతను సవాల్ చేసే ఉగ్ర మూకలు అన్నిటికీ గట్టి గుణపాఠం చెప్పాలన్న దేశం కృతనిశ్చయాన్ని ప్రధాని పునరుద్ఘాటించారు.1949 నవంబర్ 26న రాజ్యాంగ సభలో రాజేంద్ర ప్రసాద్ ముగింపు ఉపన్యాసంలో వాడిన మాటలను మోడీ గుర్తు చేస్తూ, స్వప్రయోజనాలకు మించి దేశ ప్రయోజనాలను కాపాడు నిజాయతీ వ్యక్తుల బృందం కన్నా భారత్‌కు ఏదీ అక్కరలేదని అన్నారు.మిగతాది 2లో...

# కులగణనతోనే

తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.

# ఆర్థిక, సామాజిక న్యాయం

**రాహుల్ మాట మేరకు తెలంగాణలో విజయవంతం**
**ఎఐసిసి సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో సిఎం**



న్యూఢిల్లీ,నవంబర్ 26 ప్రజావినికిడి:
భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల తరపున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. మిగతా 2లో.




## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు...

**ఖాళీలకు డిసెంబరు 20న పోలింగ్**

**అదే రోజున ఓట్ల లెక్కింపు**

హైదరాబాద్: నవంబర్ 26 ప్రజావినికిడి:
ఏపీ సహా నాలుగు రాష్ట్రాల్లో 6 రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏపీ, ఒడిశా, బెంగాల్, హర్యానా రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు సంబంధించిన షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం నేడు విడుదల చేసింది. రాజ్యసభ ఉప ఎన్నికలకు డిసెంబరు 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల స్వీకరణకు తుది గడువు డిసెంబరు 10. డిసెంబరు 11న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబరు 13 తుది గడువు అని షెడ్యూల్ లో పేర్కొన్నారు.



## కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరు

- రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయి అన్నట్లుగా ఉంది
- కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు
- దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్: నవంబర్ 26 ప్రజావినికిడి:
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ వర్గం కూడా సంతోషంగా లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. రైతులు, నేతన్నలు, ఆటో డ్రైవర్లు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు, గురుకులాల్లో విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు ఇలా ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని అన్నారు. రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయి మారిందని మండిపడ్డారు. కేవలం ఏడాది పాలనలో ప్రజలతో ఇన్ని తిట్లు తిన్న పాలకులు గతంలో ఎవ్వరూ లేరని విమర్శించారు.ప్రభుత్వ వైఫల్యాలను పార్టీ శ్రేణులను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 29 నిర్వహించననున్న దీక్షా దివస్ కార్యక్రమానికి సంబంధించి హైదరాబాద్ జిల్లా సన్నాహాక సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో నిర్వహించారు.
మిగతాది 2లో...

# బాపూ ఘాట్ అభివృద్ధికి 222.27 ఎకరాలు బదిలీ చేయండి

**రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి**

- దానికి అవసరమైన 222 ఎకరాల రక్షణశాఖ భూములు బదిలీ చేయండి
- కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ,నవంబర్ 26 ప్రజావినికిడి: హైదరాబాద్‌లో ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలోని బాపూ ఘాట్ అభివృద్ధికి రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.మహాత్మా గాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటు చేసిన బాపూ ఘాట్ ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటే కేంద్రంగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం కలిశారు.బాపూ ఘాట్ వద్ద గాంధీ సిద్దాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం (మెడిటేషన్ విలేజ్), చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్ ఘాట్లు, శాంతి విగ్రహం (స్టాట్యూ ఆఫ్ పీస్), మ్యూజియంలతో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఇందుకోసం రక్షణ శాఖ భూమిని బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు.సీఎం కేంద్ర మంత్రులను కలిసిన కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కె.రఘువీర్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఆర్.రఘురామిరెడ్డి, డాక్టర్ కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయాల అభివృద్ధి

- త్వరగా మూడింటి అభివృద్ధికి చర్యలు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం చర్చలు
- త్వరగా పూర్తి చేస్తామని హామీ



న్యూఢిల్లీ,నవంబర్ 26 ప్రజావినికిడి:
రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.. ముఖ్యంగా వరంగల్ ఎయిర్ పోర్టు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ఎంత తొందరగా పూర్తయితే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు.దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.మిగతాది 2లో...



2లో.

## రెండో దశ మెట్రో ప్రాజెక్టుల

# డీపీఆర్ రెడీ !

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి

## - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

వరంగల్ నవంబర్ 26 ప్రజావినికిడి: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.

మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి, రైతులకు వెంట వెంటనే డబ్బులు పడే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సన్నరకం ధాన్యానికి బోనస్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలన్నారు. రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ,





జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహాన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు జారీ చేశారు.

వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులతో సమీక్షించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం వస్తుంది, ఇంకా ఎంత ధాన్యం రావలసి ఉన్నది అనే నివేదికలు అందజేయాలన్నారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రవాణా చేసే విధంగా తగినన్ని లారీలను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ధాన్యానికి త్వరితగతిన ట్యాగింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకేసారి ధాన్యం అధిక మొత్తంలో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవింద రాజన్, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి నీరజ, ఆర్డీవోలు ఉమారాణి, సత్యపాల్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను సందర్శించిన కేంద్ర బృందం













వర్దన్నపేటనవంబర్ 26 ప్రజావినికిడి: గ్రామాల సందర్శనలో భాగంగా కేంద్ర బృందం మొదట వర్దన్నపేట పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు. మంగళవారం గ్రామాల సందర్శన లో భాగంగా కేంద్ర బృందం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా 75 వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఎంపీడీఓ వెంకటరమణ కేంద్ర బృందం,కార్యాలయ అధికారులు సిబ్బందితో రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చేరుకొన్న కేంద్ర బృందం అక్కడి నర్సరీ, గ్రామపంచాయతీ కార్యాలయంను సందర్శించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి వెంకటరమణ,ఎంపిఓఏ ధనలక్ష్మి,పంచాయతీ కార్యదర్శిలు ఏ. రామారావు, పి. మురళీకృష్ణ,రాజు, ఈసిలు పాల్గొన్నారు.

# విమానాశ్రయాల అభివృద్ధి

(మొదటి పేజి తరువాయి)

అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. మరోవైపు వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తూ.. భూసేకరణకు ఇప్పటికే సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన వివరించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు అనుమతితోపాటు వరంగల్ విమానాశ్రయం అంశాలపై వారు కులంకుషంగా చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు,నిధులు తదితర అంశాలను ఈ సందర్భంగా వారితో సీఎం చర్చించనున్నారు.

# రెండో దశ మెట్రో ప్రాజెక్టుల డీపీఆర్ రెడీ !

హైదరాబాద్: నవంబర్ 26 (జర్నలిస్టు జర్నీ న్యూస్): విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరానికి తోడుగా నిలుస్తూ.. మెట్రో రైలు రెండో దశ పనులకు రేవంత్ సర్కారు త్వరలోనే శ్రీకారం చుట్టనుంది. ఇందుకు సంబంధించి ఆరు కారిడార్లుగా పనులను విభజించగా.. ఐదు కారిడార్లకు డీపీఆర్‌లు సిద్ధమయ్యాయని మెట్రోరైలు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో మెట్రో రైలు ప్రాజెక్ట్ విస్తరణ దిశగా అడుగులు పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, మూడవ అతి పెద్ద మెట్రో నెట్వర్క్‌గా హైదరాబాద్ మెట్రో నెట్వర్క్ అవతరిస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా నడుస్తోందని పేర్కొన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ 69 కిలోమీటర్ల మేర అందుబాటులో ఉండి ప్రపంచంలోనే ఏడేళ్ళు పూర్తి చేసుకున్న అతి పెద్ద మెట్రో రైలు ప్రాజెక్ట్‌గా అరుదైన ప్రతిష్టను సంపాదించుకుందని చెటప్పారు. ముంబై, చెన్నైలో లక్షల కోట్లు ఖర్చు చేసి మెట్రో రైల్ ప్రాజెక్టును విస్తరిస్తున్నారని దురదృష్టవశాత్తు మన నగరంలో విస్తరణ లేని కారణంగానే మూడవ స్థానంలో ఉన్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో మెట్రో రైల్ రెండోదశ ప్రాజెక్టు విస్తరణపై సుదీర్ఘంగా చర్చించామని పేర్కొన్నారు. రెండో దశ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం అత్యంత ప్రధాన్యత ఇస్తోందని చెప్పారు. మొత్తం 57 స్టేషన్లతో ప్రపంచంలోనే పీపీపీ మోడ్‌లో అతిపెద్ద నెట్‌వర్క్‌తో రూ. 22 వేల కోట్లతో అందుబాటులో ఉందన్నారు. హైదరాబాద్ మెట్రో మూడు కారిడార్లూ విమానాశ్రయానికి కలిసేలా రెండో దశ ప్రాజెక్టులో ఐదు కారిడార్లకు డీపీఆర్ లు సిద్ధం చేసి పంపామని ఆయన అన్నారు. మొత్తం రెండో దశలో 116.4 కిలోమీటర్ల పైగా మార్గాన్ని చేపట్టనున్నట్లు ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నియమం ప్రకారం 90 శాతం రైట్ ఆఫ్ వే ఉండాలన్న నియమం మేరకు అమలయ్యేలా ప్రాజెక్టు అనుమతులకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.

## భారత రాజ్యాంగం
# ప్రజాస్వామ్య దీపిక

(మొదటి పేజి తరువాయి)

"దేశమే ముందు' అన్న సెంటిమెంట్ రానున్న శతాబ్దాలకు రాజ్యాంగాన్ని సజీవంగా నిలుపుతుంది' అని ఆయన సూచించారు. రాజ్యాంగాన్ని ఇప్పుడు జమ్మూ కాశ్మీర్‌లో అమలుపరచినట్లు, అక్కడ మొదటిసారిగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించినట్లు మోడీ తెలియజేశారు. 'భారత్ ఆకాంక్షలు, భారత్ కలలు కాలం గడిచే కొద్దీ కొత్త పుంతలు తొక్కుతాయని మన రాజ్యాంగ నిర్మాతలకు తెలుసు. స్వతంత్ర భారత్, ప్రజల అవసరాలు మారుతాయని, సవాళ్లు మారతాయని వారికి తెలుసు. దానిని సజీవ, నిరంతరం పారే ఏరుగా చేశారు' అని మోడీ చెప్పారు.

ప్రభుత్వంలోని ప్రతి విభాగం అంతర్ వ్యవస్థ సమతౌల్యతను పాటించడం ద్వారా తనకు రాజ్యాంగం నిర్దేశించిన పాత్రను గౌరవించాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సంజీవ్ ఖన్నా మంగళవారం ఉద్బోధించారు. దేశ రాజధానిలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో సిజెఐ ప్రసంగిస్తూ, ప్రభుత్వంలోని ప్రతి విభాగం స్వ తంత్ర కక్షలో తిరిగి ఉపగ్రహం కాదని, సంబంధిత వ్యవ స్థ అని పేర్కొన్నారు. 'రూపకల్పన ద్వారా రాజ్యాంగం ఎన్నికల చట్టాల లోటుపాట్ల నుంచి న్యాయవ్యవస్థకు రక్షణ కల్పిస్తున్నది. ఇది నిర్ణయాలు దురుద్దేశాల రహితంగా, నిష్పక్షపాతంగా, రాజ్యాంగం, చట్టాల మార్గదర్శకత్వంలో సాగేలా చూస్తుంది. అదే సమయంలో ప్రభుత్వంలో ప్రతి శాఖ స్వతంత్ర కక్షలోని ఉపగ్రహం కాకుండా, ప్రత్యేకతతో పని చేసే సంబంధిత వ్యవస్థ. ప్రతి విభాగం అంతర్ వ్యవస్థ సమతౌల్యత పాటిస్తూ రాజ్యాంగం తనకు నిర్దేశించిన విశిష్ట పాత్రను గౌరవించాలి. న్యాయవ్యవస్థ స్వతంత్రత ఒక ఎత్తైన గోడ వలె కాకుండా ఒక ఉత్ప్రేరకంగా పని చేస్తుంది' అని సిజెఐ అన్నారు. భారతీయ న్యాయస్థానాల్లో నమోదు అవుతున్న కేసుల సంఖ్య 'బాగా అధికంగా' ఉంటున్నాయని, ఈ ఏడాదిలోనే న్యాయవ్యవస్థ జిల్లా కోర్టుల్లో 208 వేల కోట్లకు పైగా కేసులు, హైకోర్టుల్లో దాదాపు 16.6 లక్షల కేసులు, సుప్రీం కోర్టుల 54 వేల కేసులు వచ్చాయని ఖన్నా తెలియజేశారు. అందువల్ల జిల్లా కోర్టుల్లో 4.54 కోట్లకు పైగా కేసులు, హైకోర్టుల్లో 61 లక్షల కేసులు పెండింగ్‌లో ఉండడం ఆశ్చర్యకరం కాదని ఆయన చెప్పారు. గడచిన సంవత్సరంలోనే మన జిల్లా కోర్టులు 20 లక్షలకు పైగా క్రిమినల్ కేసులు, 8 లక్షలకు పైగా సివిల్ కేసులను పరిష్కరించాయని ఆయన తెలిపారు. ఇక సుప్రీం కోర్టులో కేసుల పరిష్కారం రేటు 95 శాతం నుంచి 97 శాతానికి పెరిగిందని సిజెఐ వెల్లడించారు. ఈసదస్సులో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం

(మొదటి పేజి తరువాయి)

సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్?తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ÷ర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# డిజైన్ లేకుండానే సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాకు నిర్మాణం

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్ల వెల్లడి

హైదరాబాద్: నవంబర్ 26 ప్రజావినికిడి: సుందిళ్ల బ్యారేజీలోని 2ఏ బ్లాకును డిజైన్ లేకుండానే నిర్మాణం ప్రారంభించినట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్లు తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ముందు మంగళవారం 16 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన డిజైన్లు, నాణ్యతకు సంబంధించిన అంశాలపై డీఈ, ఏఈఈలను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. రెండో బ్లాక్‌ను పరిగణనలోకి తీసుకొని సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాక్ నిర్మాణాన్ని డిజైన్ లేకుండానే ప్రారంభించినట్టు ఇంజినీర్లు తెలిపారు. అప్పటి చీఫ్ ఇంజినీర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు. డిజైన్లు లేకుండా పనులు ఎలా చేపడతారని జస్టిస్ పీసీ ఘోష్ ఆక్షేపించారు. కొందరు ఇంజినీర్ల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్ ఛైర్మన్.. తప్పుదోవ పట్టించవద్దని స్పష్టం చేశారు. అఫిడవిట్‌లో ఒక సమాచారం, విచారణలో మరొక సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి అబద్ధం ఎలా చెబుతారని మండిపడ్డారు. అలా చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పనులకు సంబంధించిన ప్లేస్మెంట్ రిజిస్టర్లు, మెజర్మెంట్ బుక్స్ పై ఇంజనీర్ల సంతకాలు తీసుకొన్న కమిషన్ వాటిని స్వాధీనం చేసుకొంది. బుధవారం మరో 18 మంది ఇంజనీర్లను కమిషన్ విచారించనుంది.

# కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరు

(మొదటి పేజి తరువాయి)

కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎంఎల్ఎలు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, ఎంఎల్‌సి మధుసూదనా చారి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యతో పాటు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ, దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా కెటిఆర్ పిలుపునిచ్చారు. జిహెచ్ఎంసి పరిధిలో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వని నగర ప్రజలకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి ఎత్తైన కుర్చీలో కూర్చొని గొప్ప మనిషిని కావాలని భావిస్తున్నాడని%ఔ%. కానీ కెసిఆర్‌లా ప్రజలకు మంచి చేసినప్పుడు మాత్రమే వారి గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకోగలమని గుర్తించటం లేదని అన్నారు. మూసీ, హైడ్రా, ఆటో డ్రైవర్లు%ఔ%ఇలా నగర ప్రజలపై పగ పెంచుకుని కాంగ్రెస్ సర్కార్ వారిని వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెడుతున్న బాధలను చెప్పుకునేందుకు ప్రజలు తెలంగాణ భవన్‌కు వస్తున్నారని%ఔ%తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారిందని అన్నారు.

కాంగ్రెస్ తప్పుడు హామీలను నమ్మి మోసపోయామని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని కెటిఆర్ పేర్కొన్నారు. వెలుగు విలువ చీకటి ఉన్నప్పుడే తెలుస్తుందని%ఔ%కెసిఆర్‌ను పోగొట్టుకున్నామని ప్రజలంతా ఆవేదనలో ఉన్నారని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన బిఆర్ఎస్ అఖండ మెజార్టీతో గెలవటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవులు, ఇతర పదవులు అనుభవించిన వారు పార్టీ మారినప్పటికీ కార్యకర్తలు మాత్రం బిఆర్ఎస్‌కు కొండంత అండగా ఉన్నారని చెప్పారు. కష్ట సమయంలోనే ఎవరు మనవారు, ఎవరు బయట వాళు అనేది తెలుస్తుందని అన్నారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న హైదరాబాద్‌ను మూడు లేదా నాలుగు ముక్కలు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని కెటిఆర్ ఆరోపించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 27 నవంబర్ 2024

# ఆంజనేయస్వామి గుడి అదనపు గదులకు భూమి పూజ నిర్వహించిన

## పసులాది ఉమాపతి రెడ్డి బాణాల శ్యాం కుమార్..



ప్రజావినికిడి, (కేశంపేట): కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి గుడి ఆవరణలో శివాలయం,గణపతి, నవగ్రహాలు,నాగుల గుడులు గుడి వస్తువులు భద్రపరచు గది నిర్మించుటకు ఈరోజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శివాలయాన్ని పసులాది ఉమాపతి రెడ్డి నిర్మిస్తున్నారు. నవగ్రహాలను బాణాల శ్యాం కుమార్ నిర్మిస్తున్నారు స్టోర్ రూం ని యంసాని నరసింహులు గుప్త నిర్మిస్తున్నారు గణపతి గుడి,నాగుల గుడులను గ్రామస్తులు అందరు కలిసి నిర్మిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పల్లె బాలేశ్వర్,పసులాది జగన్మోహన్ రెడ్డి, బాణాల శ్యాం కుమార్ సూరం శ్రీనివాస్ గౌతపురం కృష్ణయ్య గౌడ్,పసుల లింగం సూరం శేఖర్,మల్లేష్ గౌడ్,కుమ్మరి కరుణాకర్,కుమ్మరి యాదయ్య,పల్లె యాదయ్య, పరిగి అంజయ్య,వట్టేల నరసింహ,పెబ్బే రాము పాల్గొన్నారు.

# సెంట్ అంతోనిస్ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవం




ప్రజావినికిడి, (ఖైరతాబాద్): సెంట్ అంతోనిస్ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ,బాలల దినోత్సవ కార్యక్రమాన్ని హైదారాబాద్ రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హై కోర్ట్ మాజీ న్యాయమూర్తి టీ.రజని విచ్చేసి రాజ్యాంగ దినోత్సవ విశిష్టతను దానియొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులకు రాజ్యాంగ విద్యార్థి ప్రవేశికను అందజేశారు. విద్యార్థులందరూ కుల, మత,ప్రాంతీయ తత్వ సంకోచిత భావాలు లేకుండా విశాల దృక్పథంతో ఎదగాలని హితవు పలికారు. ప్రముఖ విద్యావేత్త ఐఏఎస్ సీఎస్బీ అకాడమీ డైరెక్టర్ బాల లత మాట్లాడుతూ, విద్యార్థులంతా రాజ్యాంగ విలువలను చిన్నతనం నుండి అలవర్చుకోవాలని సూచించారు. నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు తెలుసుకొని మంచి పౌరులుగా ఎదగాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రీడల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత నరిశెట్టి,కొండవీటి జయప్రసాద్,సుందర రాజు,అకాడమిక్ డైరెక్టర్ నరిశెట్టి సరిత, విద్యార్థుల తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం సువిశాలమైన రాజ్యాంగం..

## బీజేపీ నేత గౌతమ్ రావు..



ప్రజావినికిడి,(అంబర్ పేట్): భారతదేశ రాజ్యాంగం సువిశాలమైన రాజ్యాంగమని భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్.గౌతమ్ రావు అన్నారు.బీజేపీ నగర కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా.బీ. ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని రచించేందుకు బీ. ఆర్.అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని స్పష్టం చేశారు. మాజీ మంత్రి శ్రీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ 1976, 42వ రాజ్యాంగ సవరణ ద్వారా లౌకిక, సామ్యవాద పదాలను రాజ్యాంగంలో చేర్చారని వివరించారు. సికింద్రాబాద్ బిజెపి పార్లమెంట్ సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ,భారత రాజ్యాంగం ఎంతో విశిష్టమైందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్, నేతలు అజయ్, సందీప్ సాయి,సూర్య ప్రకాష్ సింగ్,రమేష్ యాదవ్,చిట్టి,శ్రీధర్, పందిర్ల ప్రసాద్,శ్యాం రాజ్,ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ కు ఆహ్వానం పలికిన ఏఐటీయూసీ నాయకులు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ హైదరాబాద్ పర్యటనలో భాగంగా మంగళవారం షాపూర్ నగర్ విచ్చేసిన సందర్భంగా నేడు షాపూర్ నగర్ హమాలీ యూనియన్ నాయకులు స్వామి అధ్యక్షతన కలవడం జరిగింది.ఈ కాయక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ నాయకులు నర్సింహరెడ్డి,కనకయ్య,సిపిఐ శాఖ కార్యదర్శి శ్రీనివాస్,సీఐటీయూ నాయకులు దేవదానం, సిపిఐ,ఏఐటీయూసీ నాయకులు పాల్గొని ఆహ్వానించారు.

## త్వరలో "తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్

# " రాష్ట్ర, జిల్లాల నూతన కమిటీల ఏర్పాటు..

### - సంతోష్ కుమార్,ఫౌండర్ మెంబర్, టిజిఆర్ఎస్ఎ!!..

ప్రజావినికిడి,(హైదరాబాద్):గత పాలకులు రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నప్పుడు కనీసం ఎవరూ అడ్డుకునే ప్రయత్నం కూడా చేయలేదు.రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేయడానికి కింది స్థాయి ఉద్యోగులుగా మన పాత్ర కిలకమైంది. సీనియారిటీ సమస్యలు పరిష్కరించడం మరియు ఫీల్డ్ సిబ్బంది ఎదుర్కొంటున్న పని భారాన్ని తగ్గించడం తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ యొక్క ప్రధాన లక్ష్యం. జిల్లా అదేవిధంగా రాష్ట్ర కమిటీలలో అన్ని కేడర్ల రెవెన్యూ ఉద్యోగులకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుంది. రెవెన్యూ బిడ్డ లచ్చిరెడ్డి సారథ్యం వహిస్తున్న తెలంగాణ ఉద్యోగుల జేఏసీ కి మన సంఘం మద్దతుగా నిలుస్తోంది. రాష్ట్ర,జిల్లా నూతన కమిటీల ఏర్పాటుకు డిసెంబర్ "8న" హైదరాబాద్ లో రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం జరుగుతుంది.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం..

## 10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..





ప్రజావినికిడి, (శంషాబాద్),నవంబర్ 26: రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండలం మదనపల్లి పాత తండా గ్రామపంచాయతీలో రూ.10 లక్షల నిధులతో గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు టి ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం సిసి రోడ్డు పనులకు ఆయన చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గం ఎలక్షన్ గా పనిచేయడం జరుగుతుందని ప్రజా సంక్షేమ కోసం ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ లక్ష్యంగా పనిచేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు నీరటి తన్వి రాజు ముదిరాజ్,పార్టీ సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి,దండు ఇస్తారు,జూకల్ శ్రీనివాస్ రెడ్డి, పాలమాకుల మాజీ ఎంపీటీసీ గుడాల కృష్ణయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ శ్రావణ్ కుమార్ గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనెగౌని శ్రీకాంత్ గౌడ్,కాసుల చంద్రశేఖర్ గౌడ్ నీళ్ల శ్రీధర్ గౌడ్,జూకల్ మల్లారెడ్డి,జుర్కీ రమేష్ మదనపల్లి గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు మండల అభివృద్ధి అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# అటకెక్కిన ఐలమ్మ భవన నిర్మాణం..

## బీజేపీ రజక సెల్ రాష్ట్ర కన్వీనర్,తెలంగాణ రజక మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు మల్లిశ్వరపు రాజేశ్వరి



**ప్రజావినికిడి,(మెట్టుగూడా):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం వెనకబడిన కులాలకు అభివృద్ధి భవనాల నిర్మాణం పేరుతో అనేక కుల సంఘాలకు స్థలాలను కేటాయించడం అందరికీ తెలిసిన విషయమే.అందులో భాగంగా రజకుల కోసం మేడిపల్లి లో రెండు ఎకరాల స్థలం ను కేటాయించి అక్కడ రజక అభివృద్ధి భవనం నిర్మాణం చేస్తామని హామి ఇచ్చింది.అయితే కేవలం హామీలకే పరిమితమయిన వాగ్దానం ఇప్పటి వరకు కూడా అమలు జరగడం లేదని బీజేపీ రజక సెల్ రాష్ట్ర కన్వీనర్,తెలంగాణ రజక మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు మల్లిశ్వరపు రాజేశ్వరి విమర్శించారు.అప్పటి బి ఆర్ ఎస్ పార్టీతో అంటకాగిన కొద్దిమంది రజక నాయకులు భవన నిర్మాణం అయిపోతుంది అన్నట్టు హడావుడి చేసి ఏదో సాధించినట్లు సంబరాలు చేసుకున్నారు.బి ఆర్ ఎస్ పార్టీలో ఉన్న రజక నాయకులు,ఇతర పార్టీలలో ఉండి బి ఆర్ ఎస్ పార్టీతో అంట కాగిన నేతలు ఐలమ్మ భవన నిర్మాణం పరిస్థితి ఎంటో రజక జాతి కి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆమె ఎద్దేవ చేశారు.భవన నిర్మాణం సంగతేమో గాని అసలు భవనం కోసం ఇచ్చిన 2 ఎకరాల స్థలం మేడిపల్లి లో ఉందా లేదా ఉప్పల్ భాగాయత్ లో ఉందా,అసలు ఉందో లేదో తెలవని పరిస్థితి నెలకొంది.రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ అధికారం చేపట్టగానే మళ్ళీ కొద్దిమంది అవకాశవాద రజక నాయకులు ఐలమ్మ భవన నిర్మాణ స్థలం కోసం హడావుడి చేసిన కాంగ్రెస్ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు.రజకులకు ఇచ్చిన హామీలు అటకెక్కుతున్న గాని కాంగ్రెస్ పార్టీతో అనుకూలంగా మెలుగుతున్న రజక నాయకులు కూడా నోరు మెదపడం లేదు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక దోభీ ఘాట్లు ఆక్రమణలకు గురి అవుతున్నాయని ముఖ్యంగా చిలకల గూడ ధోభీఘాట్ లో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మించినప్పటికి ఇప్పటి అతీగతీ లేని పరిస్థితి ఉంది.ప్రభుత్వాలు ఎన్ని మారిన రజకుల జీవితాల్లో మార్పు రావడం లేదని ఇటువంటి పరిస్థితిల్లో రజకుల అభివృద్ధి ఇంకా ఎలా జరిగిద్దో చెప్పాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న..

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): మేడ్చల్-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ గా బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, వైస్ చైర్మన్ గా విట్టల్ నాయక్,ప్రథమ కార్యదర్శి, డైరెక్టర్లు కొలన్ మాధవ్ రెడ్డి గాదె వినోద్ ప్రమాణ స్వీకరణ సందర్భంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , తెలంగాణ గ్రంథాలయ పరిషద్ చైర్మన్ డా.ఎం.డీ రియాజ్, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బంద్రు శోభారాణి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ప్రమాణ స్వీకరణ మహోత్సవం అదేవిధంగా నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రకాష్ గౌడ్,జిల్లా నాయకులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ నాయకులు గణేష్, యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి ఎస్టీ సెల్ నాయకులు,ఎన్ఎస్ యుఐ నాయకులు,ఐ ఎన్టియుసి నాయకులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో దీక్షా దివస్ సన్నాహక సమావేశం..

## సమావేశాన్ని ఉద్దేశించి పలు సూచనలు చేసిన వికారాబాద్ జిల్లా ఇంచార్జి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..

## దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..





ప్రజావినికిడి,(వికారాబాద్): ఇదే నెల 29వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు ఈ రోజు అన్ని జిల్లాలలో సన్నాహక సమావేశాలు జరుగుతున్నాయి. అందుకు అనుగుణంగానే దీక్షా దివస్ కు సంబంధించి ఇప్పటికే వికారాబాద్ జిల్లా ఇన్చార్జిగా నియమితులైన పాలమూర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన నాయకులకు కార్యకర్తలకు దీక్ష దివస్ కు సంబంధించి పలు ముందస్తు సూచనలు చేసారు.ఈ సందర్భంగా పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ,దీక్షా దివస్ కేవలం జిల్లా కేంద్రాలలో మాత్రమే చేయాలని,పార్టీకి సంబంధించిన అందరూనాయకులను కార్యకర్తలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని,దీక్షా దివస్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని,అందరం సంఘటితమై,ఏకమై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, వికారాబాద్,కొడంగల్, తాండూర్,పరిగి నియోజకవర్గాల మాజీ జడ్పి టిసిలు, మాజీ ఎంపిపిలు,మాజీ ఎంపిటిసిలు, వికారాబాద్ జిల్లాలోని మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మూసీ నదిలోకి కెమికల్స్ డంపింగ్..

మూసీ లో హానికర కెమికల్స్ డంపింగ్ చేస్తుండగా పట్టివేత..
స్థానికులు పట్టుకునే ప్రయత్నం చేయగా నాలుగు లారీలు పరారీ..
లంగర్ హౌజ్‌లోని, బాపూ ఘాట్ వద్ద అర్ధరాత్రి రెండు ట్యాంకర్లను పట్టుకున్న స్థానికులు..
వాటర్ ట్యాంకర్ల ముసుగులో రసాయన వ్యర్థాలు..
బాల్‌నగర్, కొత్తూరు,షాద్‌నగర్, ప్రాంతాల్లోని కంపెనీల నుంచి రసాయన వ్యర్థాలు..

ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):
నవంబర్ 26,రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ మూసీ లో హానికర కెమికల్స్ డంపింగ్ చేస్తుండగా స్థానికులు పోలీసులకు పట్టించారు.కెమికల్, ఫార్మా కంపెనీల్లో వ్యర్థాలను గుట్టుచప్పుడు కాకుండా మూసీ లో డంపింగ్ చేశారు. లంగర్? హౌజ్?లోని బాపూఘాట్ వద్ద అర్థరాత్రి రెండు ట్యాంకర్లను పట్టుకున్న స్థానికులు పట్టుకున్నారు. బాల్?నగర్, షాద్?నగర్, కొత్తూరు ప్రాంతాల్లోని కంపెనీల నుంచి రసాయన వ్యర్థాలు డంపింగ్ చేస్తున్నట్టు సమాచారం. అత్తాపూర్ మూసీ వద్ద అర్థరాత్రి రెండు ట్యాంకర్లు పట్టుకున్న స్థానికులు పోలీసులకు పట్టించడం జరిగిందని స్థానికులు తెలిపారు.వాటర్ ట్యాంకర్ల ముసుగులో కెమికల్ వ్యర్థాలను మూసీ లో డిస్పోజ్ చేస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత బాల్ నగర్,షాద్ నగర్, కొత్తూరు ప్రాంతాల్లో ఉన్న కంపెనీలుగా గుర్తింపు.కొన్నేళ్లుగా నడుస్తున్న తతంగం మూసీ కాలువ డిస్పోజ్ కోసం ప్రత్యేక మ్యాన్ హోల్ కూడా



ఏర్పాటు చేసుకున్న దుండగులు గుట్టుచప్పుడు కాకుండా కెమికల్స్ ను మూసిలో వదులుతున్నారు.లంగర్ హౌస్ త్రివేణి సంఘం వద్ద తాండూర్ కర్ణాటక పటాన్ చెరు షాద్ నగర్,తదితర ఇండస్ట్రీల నుండి తెచ్చిన ప్రమాదకరమైన కెమికల్స్ ను గుట్టుచప్పుడు కాకుండా మూసిలో వదులుతున్నారు. అయితే మూసి వెంబడి ఖాళీ స్థలంలో కబ్జా చేసి అందులో ఇసుక వ్యాపారం లారీల పార్కింగ్ పెట్టి, ఎవరికి అనుమానం రాకుండా ఆ స్థలం నుండి మూసిలోకి ఏకంగా పైప్ లైన్ ను ఏర్పాటు చేశారు. ఆ పైప్ లైన్ ద్వారా ప్రతిరోజు



కనీసం 8 నుండి 10 భారీ ట్యాంకర్లను తెచ్చి కెమికల్స్ ని మూసిలో వదులుతున్నారు.దీనివల్ల ఇక్కడ మూసి కలుషితం కావడంతో పాటు, దుర్గంధం, స్థానికులు వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నారు. లారీలు రావడం గమనించిన స్థానికులు పట్టుకునే ప్రయత్నం చేయగా నాలుగు లారీలతో పాటు పారిపోయారు కెమికల్ కాళీ చేస్తున్న లారీని మాత్రం ప్రస్తుతం పట్టుకున్నారు. భారీ ట్యాంకర్ కావడంతో ఒక్క ట్యాంకర్ ఒక ట్రిప్ కు 25000 రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలిసింది.

# సిఎస్ఆర్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగంలోని ప్రతికరణ 51ఎ ప్రకారం ప్రాథమిక లను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన నూతన సిటిజన్.. సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ ఆర్) పోస్టర్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ,ప్రతి పౌరుడు తన విధులను తాను నిర్వర్తిస్తే బాధ్యతాయుతమైన సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు.పిల్లలకు చిన్ననాటి నుండే ఇంటిలో తడి,పొడి చెత్తను వేరు చేయడం, చెట్లను నాటడం, సంరక్షించడం, అవసరం మేరకు ఈటీవీ వినియోగం వంటి చిన్న చిన్న పనులను నేర్పినట్లయితే ఈ చిన్న చిన్న పనులు భవిష్యత్తులో పెద్ద మార్పుకు నాంది పలుకుతాయన్నారు.



ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్,కాట్ రెడ్డి రమణారెడ్డి, మాజిద్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ మున్సిపాలిటీ అబివృద్దే లక్ష్యం

## : పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ కార్యాలయంలో పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అద్యక్షతన సాధారణ సర్వ సభ సమావేశంను కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుందిగల్ మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ ఉన్నామన్నారు. దుందిగల్ మునిసిపల్ ప్రాంతాన్ని కౌన్సిల్ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని మరింత అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని, పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయుటకు కౌన్సిల్ సభ్యులతో పాటుగా ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. మున్సిపల్ అభివృద్ధిలో శక్తివంతన లేకుండా కృషి చేస్తామని ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశు భ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు... అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్.వో. ప్రభాకర్ ని కౌన్సిల్ సభ్యులు సన్మానించారు.. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, ఎమార్వో మతీన్, కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, కుంటి అరుణ నాగరాజు, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల క్రిష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, శివానురి నవనీత మల్లేష్, ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, పీసరి బాలమని క్రిష్ణ రెడ్డి, మౌనిక విష్ణు వర్ధన్ రెడ్డి, మాదాస్ వెంకటేష్, కొర్ర శంకర్ నాయక్,జోస్ఫిన్ సుధాకర్ రెడ్డి, ఏ.ఈ.సురేందర్ నాయక్,మేనేజర్ సునంద,ఆర్.వో. ప్రభాకర్, మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ,తదితర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# డీసీఏ కృషి ఫలితంగానే ఎస్‌జీడీసీ నుంచి 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టుల అప్‌గ్రేడ్‌కు ఆమోదం..

## సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన డీసీఏ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
రెవెన్యూ శాఖలో దశాబ్ధాలుగా పలు స్థాయిలలో పెండింగ్‌లో ఉన్న పోస్టుల అప్‌గ్రేడ్ ప్రజా ప్రభుత్వంలో ఆమోదం లభిస్తుందని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు.డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ (డీసీఏ) కృషి ఫలితంగానే స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ నుంచి 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టుల అప్‌గ్రేడ్ అయినట్టుగా చెప్పారు.డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ విన్నపాల మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి 33 ఎస్‌జీడీసీ నుంచి సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టుల అప్‌గ్రేడ్ కు సంబంధించిన ఫైల్‌పై సంతకం చేసి ఆమోదించారని తెలిపారు. దశాబ్ధాలుగా నోచుకోని పోస్టుల అప్‌గ్రేడ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో ఆమోదం తెలిపినందుకు ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు.రాష్ట్రంలో చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థను ఈ ప్రభుత్వం బలోపేతం చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఎస్‌జీడీసీ నుంచి 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేశారన్నారు. వీటికి సంబంధించిన మిగతా ప్రక్రియను సైతం ప్రభుత్వం వెంటనే చేపట్టి సర్వీసు రూల్స్‌ను రూపొందించి పదోన్నతుల వేగవంతం చేయాలని కోరారు. పోస్టుల అప్‌గ్రేడ్‌తో రాష్ట్రంలోని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లకు సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి లభిస్తుందన్నారు.ఇదే కాకుండా పోస్టుల అప్‌గ్రేడ్‌తో అదనపు డైరెక్టర్ గ్రేడ్‌లో నేరుగా జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్లుగా పని చేసే అవకాశం ఏర్పడిందన్నారు. పెరిగిన జిల్లాలకు అనుగుణంగా ఉద్యోగులపై భారం తగ్గించేందుకు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు కూడా కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఇదే కాకుండా అన్ని స్థాయిలలో క్యాడర్ స్ట్రెంత్ పెంచేందుకు కూడా ప్రయత్నం చేస్తున్నట్టుగా తెలిపారు.దీంతో పాటు అన్ని క్యాడర్‌లలో పదోన్నతులను కల్పించేందుకు కూడా కృషి చేస్తున్నామన్నారు. తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులను ఇప్పించి ఘనత కూడా తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్‌కే దక్కుతుందన్నారు.

# సీసీ రోడ్డు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కొలుకుల జగన్...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ మంగళవారం డివిజన్ పరిధిలోని భూదేవి వీల్స్ డి బ్లాక్ లో దాదాపు 26 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన, సిసి రోడ్డు,7లక్షల రూపాయలు చేపట్టిన యుజిడి పనులను పూర్తి అయినా పనులు పరిశీలించారు ఈ సందర్భంగాకార్పొరేటర్ మాట్లాడుతూ, జగద్గిరిగుట్ట డివిజన్ అభివృద్ధి కోసం శాయ శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటినుండి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో భూదేవి హిల్స్.డిటుబ్లాక్ శ్రీకాంత్ రెడ్డి యాదగిరి శ్రీనివాస్ కృష్ణ తిరుమల్ రెడ్డి రామస్వామి జూపల్లి వెంకటేశ్వరరావు సత్యనారాయణ అంజయ్య రామదాసు గౌడ్ నాయకులువిట్టల్ ముదిరాజ్.సిహెచ్ దాసు,త్రివేణి,మురళి,శ్యామల రావు,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో భారత రాజ్యాంగం

## అని అంటున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ.. "జై రాజ్యాంగం" జై జై అంబేద్కర్..

**మన రాజ్యాంగానికి జీవం ఉందా? అస్సలు జవసత్వాలు ఉన్నాయా? అనే అనుమానాన్ని వ్యక్తపరుస్తున్న పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి,**

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదం లభించింది. రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు అయింది.అయితే రాజ్యాంగం ప్రకారము ఏ రాజకీయ పార్టీ కూడా నడుచుకోవట్లేదనేది ప్రజలందరికీ తెలిసిన విషయమే. అంతెందుకు నాయకులు,రాజకీయ నాయకులు,పాలకులు, అధికారులు ఇలా ఉన్నవారు దాదాపుగా 95% రాజ్యాంగాన్ని తుంగలో తొక్కనీకె ప్రయత్నం చేసిన వారే అని చెప్పుకోవాలి. వాస్తవానికి పైకి మాత్రం అందరూ రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నట్లుగా, అమలుపరుస్తున్నట్లుగా చెప్తూ ఉంటారు. కానీ ఇప్పటివరకు రాజ్యాంగానికి 106 సవరణలు చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులుగా ఉండాలని మన రాజ్యాంగం చెప్పింది. కానీ ఎంతవరకు అమలవుతున్నది అనేది,ఎవరికి వారే నిర్ణయించుకోవాలి. నిజానికి మన రాజ్యాంగము యొక్క ఉద్దేశాలకు నాయకులు,పాలకులు, అధికారులు ఎప్పుడో




పాతరేశారు. రాజ్యాంగం అమలులో సామాన్యుల పాత్రే లేకుండా పోయింది. రాజ్యాంగబద్ధ పరిపాలనను ఎప్పుడో మరిచిపోయారు.మన అధికారులు, పాలకులు.రాజకీయ అవసరాల కోసం రాజ్యాంగ సవరణలు చేశారే తప్ప,రాజ్యాంగ స్ఫూర్తికి ఎప్పుడో తిలాటకాలు ఇచ్చిన మన నాయకులు, అధికారులు. రాజ్యాంగాన్ని అమలుపరచడంలో అందరూ విఫలమైనట్లుగానే భావించాలి.కావున ఇప్పటి నుంచైనా రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు నడుచుకోవాలని, ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులు. కావున అధికారులు, పాలకులు, నాయకులు,రాజకీయ నాయకులు ఇలా ఉన్నవారందరూ ప్రజలకు తగిన గౌరవ మర్యాదలను ఇస్తూ, ప్రజల సమస్యలు,



అవసరాలు,కష్టాలు, బాధలు,సవాళ్లను తీర్చేందుకు తగు విధంగా స్పందించి రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ,స్వతంత్రాలు, హక్కులను ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజలకు అందుబాటులో ఉంచినప్పుడే మన రాజ్యాంగానికి అదేవిధంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు గౌరవం ఇచ్చినట్లుగా భావించాలని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి ప్రజల తరపున మీడియా ముఖంగా ప్రస్తుత ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాడు. కావున అందరూ ఆలోచించండి.అని సదానంద రెడ్డి అన్నారు.

## జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# కార్తీక వనభోజన కార్యక్రమం..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్): జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి.దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం ఆటోనగర్ డీర్ పార్క్ నందు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఇట్టి కార్తీక వనభోజన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమాల వల్ల మరింత స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.ముందుగా ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించి దీపారాధన చేయడం జరిగింది.అనంతరం ఆట,పాటలతో కార్యక్రమంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని సీనియర్ మహిళలు,పలు డివిజన్ల భారస పార్టీ మహిళా అధ్యక్షురాళ్లు,యువతులు పాల్గొన్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# వైఎస్ జగన్‌పై ఏసీబీకి ఫిర్యాదు

## ముడుపుల వ్యవహారంపై అమెరికా కోర్టులో కేసు నమోదు

## ఒప్పందాలపై విచారణ జరపాలని ఏసీబీకి ఫిర్యాదు చేసిన చక్రవర్తి

## జగన్ కు రూ. 1,750 కోట్ల లంచం ఇచ్చారని ఫిర్యాదు



అమరావతి, నవంబర్ 26 ప్రజావినికిడి: వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఏసీబీకి ఫిర్యాదు అందింది. అదానీ సంస్థ లంచం ఇచ్చిన వ్యవహారంపై సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ వ్యవస్థాపకుడు చక్రవర్తి ఈ మేరకు మంగళవారం ఏసీబీకి ఫిర్యాదు చేశారు. జగన్‌కు రూ. 1,750 కోట్లు లంచం ఇచ్చినట్లు ఫిర్యాదుదారుడు ఆరోపించారు. సెకీతో అదానీ కంపెనీ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై విచారణ జరపాలని ఆయన కోరారు. జగన్‌కు అదానీ సంస్థ లంచం ఇచ్చినట్లు అమెరికా విచారణలో తేలిందని వెల్లడించారు. ఒప్పందానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# నియంత పోకడలకు నిదర్శనం సీఎం రేవంత్‌రెడ్డి

## పరామర్శించటానికి వెళ్తే అడ్డుకుంటారా : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్: నవంబర్ 26 ప్రజావినికిడి:



ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఫుడ్ పాయిజన్‌తో మరణించిన గిరిజన పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మీ, అనిల్ జాదవ్‌ను అడ్డుకోవడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ దినోత్సవం నాడే రాజ్యాంగ హక్కులకు రేవంత్ ప్రభుత్వం తూర్పార పొడస్తోందని విమర్శించారు. నియంతృత్వ పోకడలకు రేవంత్ రెడ్డి సర్కార్ నిదర్శనమని అన్నారు. ఫుడ్ పాయిజన్‌తో మరణించిన వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ స్వగ్రామం బాదాలో పోలీసులు భారీగా మోహరించారు. శైలజ మృతదేహం ఆసిఫాబాద్ జిల్లా బాదా గ్రామానికి చేరుకున్నది. దీంతో ఆమె బంధువుల, గ్రామస్తులు అంబులెన్స్‌ను చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఆమె డెడ్‌బాడీని అందులోని నుంచి దించకుండా అడ్డుకున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు వారందరిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని అడుగడుగునా మోహరించారు. గ్రామంలోకి ఇతరులు ఎవరూ రాకుండా పికెటింగ్ ఏర్పాటు చేశారు. సరైన ధృవపత్రాలు చూపిన తర్వాతే గ్రామానికి అనుమతిస్తున్నారు. మీడియాపై ఆంక్షలు విధించారు.

# హరీశ్‌రావును కలిసిన టీటీడీ చైర్మన్



హైదరాబాద్: నవంబర్ 26 ప్రజావినికిడి: మాజీ మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బీఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలంగా విశేష సేవలు అందించిన నాయుడికి కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి సేవ చేసే భాగ్యం పొందడం అదృష్టమని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తారని హరీష్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలలో స్వామి దర్శనం కోసం వస్తున్నందున, తెలంగాణ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యుల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా బీఆర్ నాయుడిని హరీష్ రావు కోరారు. తెలంగాణ భక్తులకు దర్శనం, వసతి వంటి సేవలను మెరుగుపరచడానికి ఈ చర్యలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. హరీష్ రావు విజ్ఞప్తికి బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవడం గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో మాట్లాడతానని, టీటీడీ బోర్డులో చర్చించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిద్ధిపేటలో కూడా టీటీడీ దేవాలయం నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నందున, నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని హరీష్ రావు కోరారు. సిద్ధిపేటతో పాటు కరీంనగర్ లో నిర్మాణంలో ఉన్న టీటీడీ దేవాలయ పనులను పూర్తి చేసేందుకు బోర్డులో చర్చిస్తామని నాయుడు హామీ ఇచ్చారు.

# పట్నం నరేందర్ రెడ్డి బెయిల్ పిటీషన్ వచ్చే నెల 5కు వాయిదా



హైదరాబాద్: నవంబర్ 26 ప్రజావినికిడి: లగచర్ల ఘటనలో అరెస్టైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మరో కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. గత నెల బొంరాస్‌పేట పోలీసులు కేసు నమోదు చేసినట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసే అవకాశముందని, కాబట్టి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఈ కేసుకు సంబంధించి ప్రభుత్వం తరఫు న్యాయవాది కూడా వాదనలు వినిపించారు. బొంరాస్‌పేట పోలీసులు నమోదు చేసిన కేసులో పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేయడం లేదని వెల్లడించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది.

# ఉపాధ్యాయుల గణాంకాలపై సర్కారు ఫోకస్

**సర్కారు బడుల్లో టీచర్ల లెక్కలు తీస్తున్న అధికారులు**

హైదరాబాద్: నవంబర్ 26 ప్రజావినికిడి:

రాష్ట్రంలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల గణాంకాలపై తెలంగాణ సర్కారు ఫోకస్ పెట్టింది. బడిలో పిల్లలకు ఉన్న టీచర్లకు పొంతన ఉందా లేదా అనే దానిపై విద్యాశాఖ అధికారుల ఆరా తీయగా సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ ఏడాది విద్యాసంవత్సరంలో దాదాపు 2 వేల పాఠశాలల్లో ఒక్క స్టూడెంట్ కూడా చేరలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. విద్యాశాఖ అధికారుల లెక్కల ప్రకారం రాష్ట్రంలో2024-25 సంవత్సరానికి గాను 1899 బడుల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్ నమోదైంది. ఈ పాఠశాలల్లో అప్పటికే 580 మంది టీచర్లు ఉన్నారు. ఎవరైనా స్టూడెంట్స్ చేరకపోతారా అని ఎదురుచూసిన విద్యాశాఖకు నిరాశ ఎదురుకాగా పిల్లలు లేని స్కూల్స్‌లో టీచర్లు ఏం చేస్తారని వారిని ఇతర స్కూల్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. తెలంగాణలో మొత్తం 26,101 పాఠశాలలు ఉన్నాయి. ఈ ఏడాది విద్యార్థుల బడిబాట తర్వాత ఏ స్కూల్‌లో ఎంతమంది చేరారు. ఎంతమంది స్టూడెంట్స్ ఉన్నారు అనే లెక్కలు అధికారులు తీశారు. 1899 పాఠశాలల్లో ఒక్కరు కూడా చేరలేదు. ఇందులో 1818 ప్రాథమిక పాఠశాలలు కాగా.. 48 యూపీఎస్, 33 హైస్కూల్స్ ఉన్నాయి. పదిమందిలోపే పిల్లలున్న పాఠశాలలు 4 వేల 314 ఉన్నాయి. అందులో 3326 మంది టీచర్లు పాఠాలు చెబుతున్నారు. ఒక స్టూడెంట్ నుంచి 10 మంది వరకు ఉన్న పాఠశాలలు %-% 2415 , 2746 టీచర్లు పని చేస్తున్నారు. మారుమూల గ్రామాల్లో సైతం ప్రైవేటు పాఠశాలల వైపు పేరేంట్స్ మొగ్గు చూపుతుండటంతో ఎన్ రూల్‌మెంట్ తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో హైస్కూల్స్‌లో స్టూడెంట్స్ తక్కువగా ఉన్నా విద్యాప్రమాణాలపై ఎఫెక్ట్ పడకుండా ఉండటం కోసం సబ్జెక్టులకు సరిపడా



టీచర్స్‌ను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 మందికి పైగా స్టూడెంట్లున్న స్కూళ్ల 9,963 ఉండగా.. వాటిలో 4313 ప్రైమరీ, 1532 యూపీఎస్, 4118 ప్రైమరీ స్కూళ్లున్నాయి. వీటిలో 75,023 మంది టీచర్లు పనిచేస్తున్నారు. ప్రతి స్కూల్?లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధికారులు టీచర్లను అలాట్ చేస్తున్నారు. అయితే ప్రైమరీ స్కూళ్లే కాదు.. హైస్కూళ్లు కూడా జీరో ఎన్?రోల్?మెంట్ ఉండగా, సింగిల్ డిజిట్ స్కూల్‌లు కూడా ఉండటం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

# జూనియర్ లెక్చరర్ ఎకనామిక్స్ ఫలితాలు విడుదల

హైదరాబాద్:నవంబర్ 26 ప్రజావినికిడి:

తెలంగాణ జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సబ్జెకుల ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా జేఎల్ ఎకనామిక్స్ ఫలితాలను టీజీపీఎస్సీ తాజాగా విడుదల చేసింది. ఎకనామిక్స్, ఎకనామిక్స్ ఉర్దూ మీడి యం పోస్టులకు ఎంపికైన వారి ఫలితాలను ప్రకటించింది. ఇందుకు సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. మరోవైపు జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టుల భర్తీలో భాగంగా ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగుతుంది. నేడు మరి కొంతమంది అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు టీజీపీఎస్సీ ఓ ప్రకటనలో ప్రకటించింది. బోటనీ, హిందీ, తెలుగు, జువాలజీ అభ్యర్థులకు మంగళవారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో వెరిఫికేషన్‌ను నిర్వహిస్తామని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. ఈ రోజు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు గైర్హాజరైన వారికి ఈ నెల 27న (బుధవారం) రిజర్వ్‌డేలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టవల్సిన గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. నవంబర్ 27వ తేదీతో తుది గడువు ముగియనుండగా.. దానిని డిసెంబర్ 3వ తేదీ వరకు పొడిగించినట్టు బోర్డు కార్యదర్శి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రూ.100 ఆలస్య రుసుముతో డిసెంబర్ 12వ తేదీ వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 17వ తేదీ వరకు, రూ. 1000 ఆలస్య రుసుముతో డిసెంబర్ 24, రూ.2000 ఆలస్య రుసుముతో జనవరి 1 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు.జేఈఈ మెయిన్స్ తొలి విడతకు దరఖాస్తు ప్రక్రియ ముగిసిన సంగతి తెలిసిందే. దరఖాస్తుల్లో దొర్లిన తప్పుల సవరణకు నవంబర్ 26, 27 తేదీల్లో అవకాశం ఇస్తున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. ఈ రోజు, రేపు వెబ్‌సైట్‌లో ఎడిట్ ఆప్షన్ ద్వారా తప్పులను సవరించుకోవచ్చని తెలిపింది. విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, తల్లిదండ్రుల పేర్లు, పదో తరగతి, 12వ తరగతి, పాన్‌కార్డు నంబర్, పరీక్ష కేంద్రం, మీడియం వివరాలను మార్చుకోవడానికి అవకాశం ఉంటుంది. అయితే మొబైల్ నంబర్, ఈ-మెయిల్, అడ్రస్, ఎమర్జెన్సీ కాంట్రాక్ట్ నంబర్, ఫొటోను మాత్రం మార్చుకోవడానికి వీలులేదు.

# జర్నలిస్టుల కు భూ కేటాయింపులు రద్దు బాధాకరం: బండి సంజయ్

**భూ కేటాయింపులు రద్దు చేస్తూ సుప్రీం తీర్పు బాధాకరం**


**జర్నలిస్టులకు బిఆర్ఎస్, కాంగ్రెస్ అన్యాయం చేశాయి**

**బిజెపి అధికారంలోకి వస్తే అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడి**

హైదరాబాద్: నవంబర్ 26 ప్రజావినికిడి:

జర్నలిస్ట్‌ల హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం తనకున్న విచక్షణాధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. అట్లాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలని ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం ఉందని తెలిపారు.



అలాకాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అయితే జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని జెఎన్‌జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్ల స్థలాలను కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు తీర్పుపై మంగళవారం స్పందించిన బండి సంజయ్ హైదరాబాద్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు.

జేఎన్‌జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని, అయితే అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాల్సిందేనని అన్నారు. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణమని విమర్శించారు. 17 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్జే హౌజింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయని ఆ ప్రకటనలో వాపోయారు.

కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరమని, ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారని, ప్రశ్నించే జర్నలిస్టులను వృత్తిలో కొనసాగకుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని తెలిపారు. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయని రెండు పార్టీలపై బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతో మంది జర్నలిస్టులు అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమయ్యాయని ఆరోపించారు.

# రాష్ట్రంలో భారీగా నాన్‌కేడర్ ఎస్పీ, అదనపు ఎస్పీల బదిలీలు

హైదరాబాద్: నవంబర్ 26 ప్రజావినికిడి:

రాష్ట్రంలో భారీగా నాన్‌కేడర్ ఎస్పీ, అదనపు ఎస్పీల బదిలీలు జరిగాయి. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. సిఐడి ఎస్పీ ఎస్వీ నా గలక్ష్మిని రాచకొండ సైబర్ క్రైమ్స్ డిసిపిగా, కమాండ్ కంట్రోల్ సెంట ర్ (టెక్నికల్) ఎస్పీ కె.పుష్పాని నార్కొటిక్ కంట్రోల్ సెల్ ఎస్పీగా, సిఐ డి ఎస్పీ డాక్టర్ పి.లావణ్య నాయక్ జాదవ్‌ని హైదరాబాద్ ఉమెన్స్ సే ఫ్టీ వింగ్ డిసిపిగా బదిలీ అయ్యారు.

అదే విధంగా వెయిటింగ్‌లో ఉన్న అదనపు ఎస్పీ




కె.శంకర్‌ను సిఐడి అదనపు ఎస్పీగా, అదనపు ఎస్పీ డి. ఉపేందర్‌రెడ్డిని నిర్మల్ అడిషినల్ ఎస్పీ(అడ్మిన్)గా, నిర్మల్ అదనపు ఎస్పీ(అడ్మిన్)గా ఉన్న ఎస్.సూర్యనారాయణను టిజి సివిల్ సప్లైస్ కార్పొరేషన్ కమిషనర్‌గా, వెయిటింగ్‌లో ఉన్న అదనపు ఎస్పీ బి.ప్రతాప్‌కుమార్‌ను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు, అదనపు ఎస్పీ బి.శ్రీకృష్ణగౌడ్‌ను హైదరాబాద్ సెంట్రల్ జోన్ అదనపు డిసిపిగా, అదనపు ఎ స్పీ వెంకటేశ్వరబాబును ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీగా నియమించా రు. మరికొందరు అదనపు ఎస్పీలను ప్రభుత్వం బదిలీ చేసింది.

# రామ్ చరణ్ సరికొత్త మేకోవర్



%గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ లేటెస్ట్ మూవీ 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి కానుకగా గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఇక ఈ సినిమా రిలీజ్‌కు ముందే, రామ్ చరణ్ తన నెక్స్ట్ మూవీని దర్శకుడు బుచ్చిబాబు సానా డైరెక్షన్‌లో తెరకెక్కించేందుకు సిద్ధమయ్యాడు. ఇప్పటికే లాంచ్ అయిన ఈ సినిమా షూటింగ్ కూడా ఇటీవల స్టార్ట్ చేశారు.అయితే, ఈ సినిమా కోసం రామ్ చరణ్ బాడీ బిల్డ్ చేస్తున్న సంగతి తెలిసిందే. కాగా, ఇప్పుడు ఈ సినిమా కోసం రామ్ చరణ్ సరికొత్త మేకోవర్‌తో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. చరణ్ కొత్త లుక్‌ను ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హకీమ్ డిజైన్ చేస్తున్నాడు. ఈ మేరకు మేకోవర్ అవుతున్న ప్రీ-లుక్‌ను మేకర్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.ఇక ఈ లుక్ మాసివ్‌గా ఉండబోతుందని చిత్ర యూనిట్ తెలిపింది. దీంతో రామ్ చరణ్ ఈ సినిమా కోసం ఎలాంటి లుక్‌లోకి వస్తున్నాడా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాలో అందాల భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా శివరాజ్ కుమార్, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# ప్రముఖ లిరిక్ రైటర్ కులశేఖర్ కన్నుమూత!

టాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ లిరిక్ రైటర్ కులశేఖర్ (53) హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కులశేఖర్ చికిత్స పొందుతూ మంగళవారం నాడు తుది శ్వాస విడిచారు. పాటల రచయితగా ఓ వెలుగు వెలిగిన ఆయన తర్వాతి రోజుల్లో మానసికంగా చాలా కుంగిపోయారు. విశాఖపట్నంకు చెందిన కులశేఖర్ మొదట హైదరాబాద్‌లో జర్నలిస్టుగా తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత లిరిక్ రైటర్‌గా మారారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి వద్ద శిష్యరికం చేయడం ద్వారా సినిమా పాటలకు సంబంధించిన మెళకువలు తెలుసుకున్నారు. ప్రముఖ డైరెక్టర్ తేజ దర్శకత్వంలో వచ్చిన 'చిత్రం' సినిమా ద్వారా పాటల రచయితగా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'జయం', 'నువ్వు నేను', 'భద్ర', 'సంతోషం', 'ఔనన్నా కాదన్నా', 'వసంతం', 'రామ్మా చిలకమ్మా', 'వసంతం', 'మృగరాజు', 'సుబ్బు', 'సైనికుడు' వంటి చిత్రాల్లో సూపర్‌హిట్ పాటలు రాశారు. కానీ, ఆ తర్వాత ఆయన కెరీర్ అనుకున్న విధంగా సాగలేదు. దాంతో మానసికంగా కులశేఖర్



కుంగిపోయారు. ఓ రకమైన మానసిక రుగ్మత కారణంగా దొంగతనాలు కూడా చేసినట్టు వార్తలు వచ్చాయి. దీనికి సంబంధించిన కేసుల్లో పలుమార్లు జైలుకి కూడా వెళ్లొచ్చారు.
గత కొన్నేళ్లుగా పెద్దగా సినిమా పాటలు రాయలేదు. బయట కూడా కనిపించలేదు. అలాంటిది ఇప్పుడు ఆయన చనిపోయారని తెలిసి సినీ పరిశ్రమకు చెందినవారు సంతాపం తెలియజేస్తున్నారు. కాగా, కులశేఖర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



# అఖిల్ నిశ్చితార్థం కన్ఫామ్ చేసిన నాగార్జున

అక్కినేని ఫ్యామిలీ నుంచి బ్యాక్ టు బ్యాక్ శుభవార్తలు అందుతున్నాయి. నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య తాను ప్రేమించిన శోభిత ధూళిపాలను పెళ్లాడుతున్నాడు. ఇప్పటికే ఈ జంట నిశ్చితార్థం అయింది. డిసెంబర్ 4న పెళ్లి. ఇంతలోనే ఇప్పుడు రెండో కుమారుడు అక్కినేని అఖిల్ నిశ్చితార్థానికి సంబంధించిన అధికారిక వార్త వెలువడింది. కింగ్ నాగార్జున స్వయంగా దీనిని ధృవీకరించారు. ఎట్టకేలకు అఖిల్ అక్కినేని పెళ్లి పీటలు ఎక్కబోతున్నాడు. నాగార్జున అక్కినేని అందించిన వివరాల ప్రకారం.. అక్కినేని చియాన్ అఖిల్ జైనాబ్ రావ్‌జీ ని పెళ్లాడనున్నాడు. ఈరోజు నిశ్చితార్థాన్ని అధికారికంగా ప్రకటించారు. కాబోయే కోడలిని అక్కినేని కుటుంబం ప్రేమగా కుటుంబంలోకి స్వాగతించింది. ఇన్‌స్టాలో అఖిల్ తన అభిమానులతో ఈ ఆనందాన్ని షేర్ చేసుకున్నారు. "నా సంతోషం ఎప్పటికీ దొరికింది. జైనాబ్ రావ్‌జీ తో నిశ్చితార్థం చేసుకున్నాను అని ప్రకటించడం సంతోషంగా ఉంది" అని రాసారు. ఈ వార్త ఇంటర్నెట్ లో దావానలంలా మారింది. అశేషంగా ఉన్న అక్కినేని అభిమానులు, తెలుగు ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. డిసెంబరు 4న అన్నపూర్ణ స్టూడియోస్‌లో శోభితా ధూళిపాళను నాగ చైతన్య పెళ్లాడనున్నారు. ఇంతలోనే ఈ ప్రకటన రావడంతో ఫ్యాన్స్ కి డబుల్ ధమాకా శుభవార్త అందింది. అంతకుముందు 2017లో అఖిల్ అక్కినేని-జీవీకే సంస్థానం వారసురాలు శ్రీయా భూపాల్ తమ పెళ్లిని రద్దు చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇటలీలో ప్లాన్ చేసిన వివాహం కొన్ని నెలల ముందు అనూహ్యంగా రద్దయింది. ఆ తర్వాత అఖిల్ తన సినీ కెరీర్‌పై దృష్టి పెట్టగా, శ్రీయా భూపాల్ తన ఫ్యాషన్ లేబుల్ పనిపై విదేశాలకు వెళ్లారని కథనాలొచ్చాయి.

# కొడుకుల కంటే హ్యాండ్సమ్‌గా కింగ్

టాలీవుడ్ కింగ్ నాగార్జున వయసు ఆరు పదులు దాటినా మూడు పదుల వయసు వాడి మాదిరిగానే కనిపిస్తూ ఉంటారు అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇద్దరు కొడుకులు హీరోలుగా ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయినా ఇప్పటికీ నాగార్జున వారికి సోదరుడిగానే కనిపిస్తూ ఉంటారు. సాధారణంగా ఆరు పదుల వయసులో చాలా మంది సొంతంగా నడవలేక ఇబ్బంది పడుతూ ఉంటారు. అలాంటిది కింగ్ నాగార్జున మాత్రం ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాల్లో నటిస్తూ, షో లు చేస్తూ సోషల్ మీడియా ద్వారా ఇలాంటి ఫోటో షూట్స్ ను రిలీజ్ చేయడం ద్వారా ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తూ ఉన్నారు. ఎప్పుడూ నాగ చైతన్య, అఖిల్ కు అన్నగా కనిపిస్తున్నాడు అంటూ నాగార్జున గురించి ఫ్యాన్స్ మాట్లాడుకుంటూ ఉంటారు. కానీ ఈసారి ఏకంగా వారిద్దరికీ తమ్ముడిగా నాగార్జున కనిపిస్తున్నాడు అంటూ నాగ్ లేడీ ఫ్యాన్స్‌తో పాటు అంతా మాట్లాడుకుంటూ ఉన్నారు. నాగార్జునను ఇంత యంగ్‌గా చూడటం ఆశ్చర్యంగా ఉందని పలువురు కామెంట్స్ చేస్తూ ఉన్నారు. ఇద్దరు కొడుకుల కంటే హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నారు అంటూ ఈ ఫోటోలను తెగ షేర్ చేస్తూ అక్కినేని అభిమానులతో పాటు ప్రతి ఒక్కరూ కామెంట్స్ చేస్తూ అభినందిస్తున్నారు. ఈ స్థాయి అందం కేవలం నాగ్ కే సొంతం అన్నట్లుగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2024 సంక్రాంతికి నా సామిరంగ సినిమాతో వచ్చారు. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదు. దాంతో నాగార్జున గ్యాప్ తీసుకున్నారు. హీరోగా కొత్త సినిమాలకు కమిట్ కాకుండా ధనుష్ తో కలిసి శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేరా సినిమాలో నటిస్తున్నారు. నాగార్జున పాత్ర ఆ సినిమాలో చాలా విభిన్నంగా ఉంటుందని అంటున్నారు. ధనుష్ పాత్రకు ఏమాత్రం తీసి పోకుండా ఉంటుందని, సినిమాలో స్క్రీన్ ప్రజెన్స్ సైతం చాలా ఎక్కువగా ఉంటుంది అంటూ మేకర్స్ ద్వారా సమాచారం అందుతోంది. కుబేరా సినిమా కోసం ఫ్యాన్స్‌తో పాటు ప్రతి ఒక్కరు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉన్నారుకుబేరా సినిమాతో పాటు రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న కూలీ సినిమాలోనూ నాగార్జున నటిస్తున్నారు. హీరోగా ఎప్పుడు నాగ్ సినిమా ఉంటుందా అని ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు కిక్ ఇచ్చే విధంగా ఈ లుక్‌ను షేర్ చేయడం జరిగింది. బిగ్ బాస్ కోసం ప్రతి వారం అంతకు మించి అన్నట్లుగా యంగ్ గా కనిపిస్తున్న నాగార్జున ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఉన్నారు అంటూ ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాగార్జున వచ్చే ఏడాదిలో అయినా హీరోగా సినిమా చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. మరి నాగ్ సినిమా మొదలు పెట్టేనా చూడాలి.






# చీర కట్టి చూపు తిప్పనివ్వని బ్యూటీ

నితిన్ హీరోగా నటించిన 'లై' సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా పరిచయం అయిన తమిళ్ బ్యూటీ మేఘా ఆకాష్ మొదటి సినిమాతో ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కించుకోలేక పోయింది. 2017లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన మేఘా ఆకాష్ ఆ వెంటనే నితిన్‌తోనే మరోసారి చల్ మోహన్ రంగా సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా సైతం బాక్సాఫీస్ వద్ద నిరాశ మిగిల్చింది. టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్ పడటంతో కోలీవుడ్‌లో తన అదృష్టంను పరీక్షించుకునేందుకు అక్కడ అడుగు పెట్టింది. మొదటి సినిమానే సూపర్ స్టార్ రజనీకాంత్ పేట కావడంతో అక్కడ అందరి దృష్టిని ఈ అమ్మడు ఆకర్షించింది. కానీ ఆ సినిమా కమర్షియల్‌గా విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. తమిళ్, హిందీలో వరుసగా ఏడాదికి రెండు మూడు సినిమాల చొప్పున చేస్తూ వచ్చిన మేఘా ఆకాష్ తెలుగులో దాదాపు మూడు ఏళ్ల గ్యాప్ తర్వాత రాజ రాజ చోర సినిమాలో నటించింది. మేఘా ఆకాష్ ఈ భాష ఆ భాష అనే తేడా లేకుండా ప్రతి భాషలోనూ వచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేస్తూ వస్తుంది. ఈ మధ్య కాలంలో ఈమె వరుసగా సినిమాలు చేస్తోంది. ముఖ్యంగా గత ఏడాది ఈమె నుంచి ఏకంగా ఏడు సినిమాలు వచ్చాయి. ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద పర్వాలేదు అనిపించాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఈమె నుంచి రెండు సినిమాలు రాగా మరో రెండు సినిమాలు విడుదలకు రెడీగా ఉన్నాయి. త్వరలోనే ఆ సినిమాలు సైతం వచ్చే అవకాశాలు ఉన్నాయి.సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా మేఘా ఆకాష్ అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. తాజాగా చీర కట్టులో కనిపించిన మేఘా కన్నుల విందు చేసింది. చీర కట్టి స్కిన్ షో చేస్తే జనాలు చూస్తారు. కానీ మేఘా ఆకాష్ స్కిన్ షో చేయకుండానే జనాలు చూపు తిప్పుకోకుండా చూసే విధంగా అందంగా ఉంది. ఈ స్థాయి అందం చీర కట్టులో మేఘా ఆకాష్ కి మాత్రమే సాధ్యం అనే అభిప్రాయంను నెటిజన్స్ వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు, వీడియోలు రెగ్యులర్‌గా వైరల్ కావడం మనం చూస్తూనే ఉంటాం. ఇప్పుడు కూడా అదే విధంగా ఈ అమ్మడి అందాల విందు ఫోటోలు వైరల్ అవుతున్నాయి.ఆరు ఏళ్లుగా ప్రేమలో ఉన్న మేఘా ఆకాష్ ఇటీవలే పెళ్లి పీటలు ఎక్కింది అనే విషయం తెల్సిందే. సాయి విష్ణుతో 22 ఆగస్టు 2024న నిశ్చితార్థం అయింది. ఈ జంట 15 సెప్టెంబర్ 2024న చెన్నైలో సంప్రదాయ వివాహ వేడుకలో వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత సినిమాల ఎంపిక విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, ముందు ముందు వరుసగా సినిమాలు చేస్తానంటూ మేఘా ఆకాష్ ఒక ఇంటర్వ్యూలో ప్రకటించింది. అలాగే అందాల ఆరబోత విషయంలోనూ పెళ్లికి ముందు ఎలా అయితే ఉందో ఇప్పుడూ అదే తరహాలో వ్యవహరిస్తాను అంటూ ప్రకటించింది.

# పుష్ప 2కి భయపడటం లేదు - సిద్దార్థ్

ఒకప్పుడు టాలీవుడ్ లో లవర్ బాయ్ ఇమేజ్ తో మంచి క్రేజ్ సొంతం చేసుకున్న హీరో సిద్దార్థ్ గత కొన్నేళ్ల నుంచి మాతృభాష తమిళంలోనే ఎక్కువ మూవీస్ చేస్తున్నారు. అయితే సిద్దార్థ్ చేసిన ప్రతి తమిళ్ మూవీ తెలుగులో కూడా డబ్ అయ్యి రిలీజ్ అవుతోంది. ఇప్పటి వరకు అలా వచ్చిన వాటిలో ఏది తెలుగు ఆడియన్స్ ని మెప్పించలేదు. డిఫరెంట్ కథలతో ప్రయాణం చేస్తున్న సాలిడ్ సక్సెస్ ని అందుకోలేకపోతున్నాడు. సిద్దార్థ్ చివరిగా 'భారతీయుడు 2' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈ సినిమా ఫలితం ఏంటనేది అందరికి తెలిసిందే. ఇదిలా ఉంటే తమిళంలో సిద్దార్థ్, ఆషికా రంగనాథ్ జోడిగా సిద్ధమైన 'మిస్ యు' మూవీ అదే టైటిల్ తో తెలుగులో కూడా రిలీజ్ అవుతోంది. ప్రేమకథా చిత్రంగా ఎన్ రాజశేఖర్ దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. తాజాగా ఈ మూవీ తెలుగు



ట్రైలర్ ప్రేక్షకుల ముందుకొచ్చింది. నవంబర్ 29న ఈ సినిమా థియేటర్స్ లోకి వస్తోంది. ఇదిలా ఉంటే మూవీ ట్రైలర్ రిలీజ్ సందర్భంగా ఏర్పాటు చేసి మీడియా మీట్ లో సిద్దార్థ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. మీ సినిమా రిలీజ్ అయిన వారం తర్వాత 'పుష్ప 2' థియేటర్స్ లోకి వస్తోంది. పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా వస్తోన్న ఆ సినిమాతో మీ చిత్రానికి ఇబ్బంది అవుతుందని అనుకుంటున్నారా అని ఓ జర్నలిస్ట్ అడిగారు. దానికి సిద్దార్థ్ మాట్లాడుతూ నా కంట్రోల్ లో ఉన్నదాని గురించి నేను ఏమైనా మాట్లాడగలను. నా కంట్రోల్ లో లేని వాటి గురించి నేను మాట్లాడకూడదు. అలాగే ప్రతి సినిమా కూడా పెద్ద సినిమానే. ఒక బడ్జెట్ బట్టి సినిమాని పెద్ద చిన్న అని కేలిక్యులేట్ చేయకూడదు. ఈ సినిమా 7 రోజుల తర్వాత కూడా సెకండ్ వీక్ లో కొనసాగాలంటే చాలా విషయాలు జరగాలి. అందులో ముఖ్యంగా నా సినిమా బాగుండాలి. ఆడియన్స్ కి నచ్చాలి. అది జరిగితే తరువాత వచ్చే సినిమా గురించి వాళ్ళు ఆలోచించాలి. భయపడాలి. నాకు ఇక్కడ ప్రాబ్లెమ్ లేదు. నా సినిమా బాగుంటే కచ్చితంగా థియేటర్స్ లో ఉంటుంది. ఒక మంచి సినిమాని ఎవరు కూడా థియేటర్స్ లోంచి తీయలేరు. ఈ టైం పీరియడ్ లో అలాంటిది అస్సలు జరగదు. ఎందుకంటే ఇప్పుడు అందరూ అన్ని చూస్తున్నారు. 2006-07 లో అయితే అలాంటిది చేయొచ్చు. అప్పుడు సోషల్ మీడియా అవగాహన అంతగా లేదు కాబట్టి. ఇప్పుడు ప్రతి ఒక్కరు ఏం జరుగుతుందనేది చూస్తున్నారు. మంచి సినిమాని ఎవరు థియేటర్స్ లోంచి తీయలేరని సిద్దార్థ్ చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613